www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 347 ISSUE : 347 | గురువారం, 14 మే, 2026 THURSDAY, MAY 14, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## రైతుల ఖాతాల్లోకి రూ.4,520 కోట్లు

- 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు
- పౌరసరఫరాల శాఖ అధికారుల వెల్లడి

2 లో..



### చమురు సంక్షోభం వేళ
# పొదుపు మంత్రం!

• కేవలం రెండు వాహనాలతో ప్రధాని మోదీ కాన్వాయ్ • ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య పెంచాలని సూచన • ఇంధన పొదుపు కోసం ప్రభుత్వంలో విద్యుత్తు వాహనాలు వినియోగించాలన్న సీఎం రేవంత్‌రెడ్డి • తనతో సహా అన్నిస్థాయిల్లో కాన్వాయ్‌లను సగానికి • కుదించాలని ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయం • ఇదే బాటలో పలు ఇతర రాష్ట్రాల సీఎంలు కూడా..

న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-మే 13:

పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో పొదుపు పాటించాలని, ఇంధనంతో నడిచే వాహనాల వాడకాన్ని తగ్గించుకోవాలని ఇటీవల పిలుపునిచ్చిన మోదీ.. ఆ చర్యల అమలు ను తనతోనే ప్రారంభించారు. దీనిలో భాగంగా తన కాన్వాయ్ పరిణామాన్ని భారీగా తగ్గిం చుకున్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో కేవలం రెండు వాహనాల కాన్వాయ్‌తో ప్రయా ణిస్తూ కనిపించారు. వీవీఐపీల ప్రయాణాల్లో కనిపించే భారీ కాన్వాయ్‌కు భిన్నంగా ఆయన రేంజ్ రోవర్, ఫార్చ్యునర్ వాహనాలతో మాత్రమే ప్రయాణించారు. సాధారణంగా ప్రధాని కాన్వాయ్‌లో సాయుధ మెర్సిడేస-మేబ్యాక్ ఎస్650 గార్డ్, రేంజ్ రోవర్లు, టయోటా ఫార్చ్యూనర్లు, ఎస్కార్ట్ వాహనాలు, జామర్ యూనిట్లు, డెకాయ్ కార్లు, అంబులెన్స్‌తో సహా దాదాపు 12 నుంచి 15 వరకూ వాహనాలు ఉంటాయి. అయితే పొదుపు చర్యలను ప్రోత్సహించడంతో పాటు ఇంధన వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా తన కాన్వాయ్‌లోని వాహ నాలను వరకూ తగ్గించాలని, వాహన శ్రేణిలో విద్యుత్తు వాహనాల సంఖ్యను పెంచాలని స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్(ఎస్పీజీ)ను మోదీ ఆదేశించారు. అయితే దీనికోసం కొత్త వాహ నాలు కొనుగోలు చేయొద్దని స్పష్టం చేశారు. మిగతా 2లో..

### రాష్ట్రవ్యాప్తంగా
# మెగా గ్రోత్ కారిడార్లు

**ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లకు ఔటర్ రింగురోడ్లు**

- నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్
- ఆదిలాబాద్, బాసర, కడెం మధ్య టూరిజం కారిడార్
- మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్ల కేంద్రంగా ఒకటి,
- సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచకు మరొకటి..
- వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా వీటిని డిజైన్ చేయాలి
- ఇంధన ఖర్చు తగ్గింపులో భాగంగా ఈవీలనే వాడాలి
- మున్సిపాలిటీల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు: సీఎం రేవంత్
- హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణ
- 600 మందితో అమెరికా వెలుపల తొలి కేంద్రం
- ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటు
- సీఎం రేవంత్‌తో భేటీలో ఉబర్ సీఈవో ఖోస్రోషాహి





హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 13:

రాష్ట్ర వ్యాప్తంగా మెగా గ్రోత్ కారిడార్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదే శించారు. వచ్చే 25 ఏళ్లకు సరిపడేలా వీటిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచిం చారు. హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో మెగా గ్రోత్ కారిడార్లపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, కరీంనగర్ నగరాల చుట్టూ ఔటర్ రింగు రోడ్ల (ఓఆర్‌ఆర్)ను ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) నిర్మించాలని ఆదేశించారు. ఈ కారిడార్ భవిష్యత్‌లో తెలంగాణకు చాలా కీ లకమని సీఎం పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతాల్లో మిగతా 2లో..

### విచారణకు భగీరథ్
# గైర్హాజరు



• 15న ఆధారాలతో హాజరవుతానని పోలీసులకు మెయిల్ • మీడియా ట్రయల్స్‌పై పోలీసుల అసంతృప్తి • భగీరథ్ కోసం పోలీసుల గాలింపు • లుకౌట్ నోటీసు జారీ చేయాలి: కవిత • బాధితురాలికి అండగా కాంగ్రెస్: మహేశ్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని కలిసిన కాంగ్రెస్ మహిళా నేతలు

2 లో..

### 'నీట్' లీక్ కేసులో
# సిబిఐ దూకుడు

• దేశంలో ఏకకాలంలో సోదాలు • ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన

న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-మే13:






దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలు పు చోటుచేసుకుంది. నీట్ యజీ'2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. మిగతా 2లో..



## లిఫ్ట్‌లో ఇరుక్కుని మరో చిన్నారి మృత్యువాత

2 లో..

## బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

• 6నుంచి 15శాతానికి పెంచిన కేంద్రం

2 లో..

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్



- తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు
- విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె
- అన్నాడిఎంకె చీలిక వర్గం టివికెకు అనుకూల ఓటు
- ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్

చెన్నై, (వార్త వేదిక సూర్య)-మే13:

తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయుఎంఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నా డీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో మిగతా 2లో..




## బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

• పశువుల అక్రమ రవాణాపై నిఘా• రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు • ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం • అధికారులకు డిజిపి సివి ఆనంద్ సూచన

6 లో..

### అమరావతితో పాటే
# విశాఖ అభివృద్ధి



• అక్కడ ఇప్పటికే అనేక సంస్థలు రాక • టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ • తిరుపతిలో ఏరోస్పేస్ సిటీ అభివృద్ధి • కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు • కిమ్స్ ఆసుపత్రి శంకుస్థాపనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, (వార్త వేదిక సూర్య) మే13:

అభివృద్ధి విషయంలో ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని.. విశాఖనూ విశ్వనగరంగా చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖను ఐటి పరంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే అనేక ప్రాజెక్టులు అక్కడ వచ్చాయన్నారు. రాజధాని ప్రాంతంలో కిమ్స్ ఆసుపత్రి, వైద్య విశ్వవిద్యాలయం నిర్మాణానికి బుధవారం సీఎం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నాం. ఆ ప్రాంతానికి అనేక పరిశ్రమలు మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 347 వార్త వేదిక సూర్య గురువారం, 14 మే, 2026

# అమరావతితో పాటే విశాఖ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నాయి. ఏరో స్పేస్ హబ్ గా అనంతపురం మారబోతోంది. రాయలసీమ 'టెక్నాలజీ హబ'గా తయారవుతోంది. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు కాబోతున్నాయి. శ్రీసిటీ.. ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైందని వివరించారు. ఇకపోతే కిమ్స్ అధినేత భాస్కర్‌రావు ఒక విజన్ ఇచ్చారు. 2027 మే 13న కిమ్స్ ఆసుపత్రిని ప్రారంభిస్తాం అన్నారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ తన కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. 2028 డిసెంబరులోపు ఫేజ్'1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చాం. ఎలాంటి అనుమతులు కావాలన్నా త్వరగా ఇస్తాం. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తాం. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రభుత్వ ఆలోచన. ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి. డిసెంబరు నాటికి భారత్‌లో క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాగా అమరావతి అవుతుందని చంద్రబాబు అన్నారు. విదేశాలపై ఆధారపడకుండా గ్రీన్ ఎనర్జీని మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నాం. ప్రతి పొలంలో, ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ లాంటి విద్యుదుత్పత్తి కేంద్రాలు తీసుకొస్తాం. పశ్చిమాసియా యుద్ధం వల్ల పెట్రోల్, గ్యాస్, డీజిల్ కొరత వచ్చింది. భవిష్యత్తులో వర్క్‌ఫ్రమ్ హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. 10 కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది. సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. హాలిడే వస్తే విదేశాలకు వెళ్తున్నారు. మంచి పర్యాటక ప్రదేశాలు మన దేశంలోనే ఉన్నాయి. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లిఫ్ట్‌లో మరో చిన్నారి మృత్యువాత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే13:

గచ్చిబౌలిలో తీరని విషాదం చోటుచేసుకుంది. లిఫ్టులో ఇరుక్కుని మరో చిన్నారి మృత్యువాత పడింది. గౌలిదొడ్డిలోని ఒక ఉమెన్స్ పీజీ హాస్టల్‌లో ఓ బాలిక లిఫ్ట్ లో ఇరుక్కుని మృతి చెందింది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఒక కుటుంబం ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి.. గౌలిదొడ్డి లోని మహి ఉమెన్స్ పీజీ హాస్టల్ లో వంట పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఐదేళ్ల చిన్నారి బిస్తూ గోష్, స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. బుధవారం ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్ ఆ చిన్నారి గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఐదో అంతస్తుకు వెళ్తున్న క్రమంలో.. మదవ అంతస్తు వద్ద చిన్నారి జుట్టు లిఫ్ట్ డోర్లలో ఇరుక్కుపోయింది. అది గమనించేలోపే లిఫ్ట్ కదలడంతో.. చిన్నారి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న స్థానికులు డయల్ 100కు కాల్ చేయగా.. పోలీసులు, హైడ్రా, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన చిన్నారి మృతదేహాన్ని అత్యంత శ్రమతో బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం ఉందా? అనే కోణంలో విచారణ సాగుతోంది.

# భారీగా తగ్గిన ప్రధాని కాన్వాయ్ వాహనాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ చెప్పినట్లుగానే తన భద్రతా కాన్వాయ్ కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన భద్రతా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ఇంధనం పొదుపుకోసం తన కాన్వాయ్ లో 50 శాతం వాహనాలను తగ్గించాలని ఆదేశించిన కొద్దిగంటల్లో అమలు చేసారు. కేవలం రెండు కార్ల కాన్వాయ్ తో ప్రయాణం చేస్తున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్‌లో కేవలం రెండు వాహనాలు మాత్రమే కనిపించడం చర్చనీయాంశమైంది.ఢిల్లీ వీధుల్లో ప్రధాని మోదీ కాన్వాయ్ దృశ్యాలు కనిపించాయి. వీటికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇరాన్‌'ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ఏడాది పాటు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా.. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ప్రధాని మోదీ ఆదేశించారు. ప్రధానికి భద్రతగా ఉండే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ లోని కాన్వాయ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్యను పెంచాలని ప్రధాన మంత్రి సూచించారు. ఇందు కోసం కొత్త వాహనాలను కొనొద్దని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా మెగా గ్రోత్ కారిడార్లు

(మొదటి పేజీ తరువాయి)



రోడ్లను నిర్మించాలని సూచించారు. అలాగే, సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచను కలుపుతూ ఒక కారిడార్, మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలుపుతూ మరొక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీటితోపాటు నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్, ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టును కలుపుతూ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కానుందని, వరంగల్‌లోని మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మించనున్నామని.. వీటిని దృష్టిలో ఉంచుకుని రోడ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంలో సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. నగరాలే కేంద్రంగా అభివృద్ధి ప్రణాళికలు ఉండాలని సూచించారు. పట్టణాలు, నగరాల్లో రేడియేషన్ ప్రభావాన్ని తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలని, ఇందుకోసం ప్రతీచోట స్మార్ట్ పోల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సీవరేజ్ అండ్ వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి శుద్ధి చేసిన నీటినే భవన నిర్మాణాల్లో ఉపయోగించేలా నిబంధన పెట్టాలని ఆదేశించారు. పెద్ద మునిసిపాలిటీల సమీపంలో రేడియల్ రోడ్లు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వీటిని ఆయా నగరాలు, పట్టణాల జనాభాకు తగినట్టు డిజైన్ చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగంపై సాంకేతిక నిపుణుల సలహా తీసుకోవాలన్నారు. ఇంధన ఖర్చు తగ్గింపు చర్యల్లో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలని, లీజుకు తీసుకునేవి కూడా ఈవీలే ఉండాలని సీఎం ఆదేశించారు. మునిసిపాలిటీల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని మునిసిపాలిటీలను ఒక యూనిట్‌గా తీసుకుని, నిధులను ఖర్చు చేయాలన్నారు.

## సీఎంను కలిసిన లోకాయుక్త

తెలంగాణ లోకాయుక్త జస్టిస్ రాజశేఖరరెడ్డి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఈఈపీసీ) రీజినల్ చైర్మన్ రామన్ రఘు, రీజినల్ డైరక్టర్ జె.వి. రాజగోపాలరావు, సైనిక్ సంక్షేమ శాఖ డైరక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్ బాబు కూడా సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు.పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# 'నీట్' లీక్ కేసులో సిబిఐ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గడ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ విడియా కమ్యూనికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. ఢిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

(మొదటి పేజీ తరువాయి)

బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమ లుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగి స్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారి స్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అం దించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ నియా మకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్య మంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అంతకుముందు చర్చ సందర్భంగా శాసనస భలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నా డీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కల వడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నా డీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మె ల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకం గా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టం చేశారు.ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయ నిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. చట్టం అందరికీ ఒక్కటేనని, తన కొడుకైనా మరెవరైనా తప్పు చేస్తే శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

# విచారణకు భగీరథ్ గైర్హాజరు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 13:

పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్.. బుధవారం పోలీసు విచారణకు గైర్హాజరయ్యాడు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు భగీరథ్‌ను తీసుకురావాలంటూ మంగళవారం అతని మేనమామకు పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తనకు రెండు రోజులు సమయం కావాలంటూ భగీరథ్.. పేట్ బషీరాబాద్ పోలీసులకు ఈ-మెయిల్ చేశాడు. తనపై వచ్చిన ఆరోపణలు తప్పు అని నిరూపించుకునే ఆధారాలతో 15న విచారణకు హాజరవుతానని పేర్కొన్నాడు. అయితే ఈ-మెయిల్‌ను తాము పరిగణనలోకి తీసుకోబోమని కేసు పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తున్న డీసీపీ రితిరాజ్ తెలిపారు. భగీరథ్‌ను పట్టుకోవడానికి ఐదు పోలీస్ బృందాలను రంగంలోకి దింపామన్నారు. రెండు బృందాలు ఢిల్లీలో, రెండు హైదరాబాద్‌లో, ఒక బృందం కరీంనగర్‌లో గాలిస్తున్నాయని ఏసీపీ శంకర్‌రెడ్డి వెల్లడించారు. కాగా, భగీరథ్ విచారణకు రాకపోవడాన్ని పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. అదే సమయంలో రెండు రోజుల సమయం కోరుతూ తమకు చేసిన ఈ-మెయిల్‌ను సోషల్‌మీడియాలో భగీరథ్ ప్రచారం చేసుకోవడాన్ని పోలీసులు తప్పుడుతున్నారు. మరోవైపు బాధిత బాలిక వయసు విషయంలో తమకు అనుమానాలు ఉన్నాయని భగీరథ్ న్యాయవాది పంపిన నోటీసుకు జవాబిచ్చేందుకు పోలీసులు సన్నద్ధమయ్యారు. బాధిత బాలిక వయసుకు సంబంధించి కుటుంబసభ్యులు రెండు బర్త్ సర్టిఫికెట్లను చూపిస్తున్నారని, ఆధార్ కార్డులు రెండు వేర్వేరు పేర్లతో ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఇలా రెండు ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందనే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం బాలిక జన్మించిన హైదరాబాద్‌లోని ఆస్పత్రికి లేఖ రాశారు. దీంతోపాటు తనపై లైంగికదాడి యత్నం జరిగిందని బాధితురాలు పేర్కొన్న మూడు ప్రదేశాల్లో రెండు చోట్ల గురువారం సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేపడుతామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మైనర్ బాలికకు సంబంధించిన పోక్సో కేసులో మీడియా ట్రయల్స్ నిర్వహించడం దర్యాప్తును సంక్లిష్టం చేస్తుందన్నారు. నిష్పక్షపాతంగా ఆధారాలు సేకరిస్తున్నామని, హైకోర్టులో కౌంటర్ దాఖలు చేస్తున్నామని తెలిపారు. బాధిత బాలిక వాంగ్మూలం ఆధారంగా ఇప్పటికే కొన్ని సెక్షన్లను అదనంగా జోడించామని, దర్యాప్తులో మరికొన్ని సెక్షన్లు జోడించే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, ఈ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ భగీరథ్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ జరగనుంది.

## లుకౌట్ నోటీసు జారీ చేయాలి: కవిత

బండి భగీరథ్‌పై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని టీఆర్‌ఎస్ అధ్యక్షురాలు కవిత కోరారు. అతడు విదేశాలకు పారిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తన కుమారుడిపై గంభీరమైన ఆరోపణలు వచ్చినా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రధానితో వేదిక పంచుకోవడం శోచనీయమన్నారు. బీఆర్‌ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫొటోలు బయటకు వచ్చాయన్నారు. రాజకీయాల్లోని లేని బండి సంజయ్ కుమారుడి విషయంలో రాజకీయాలు చేయడం తనకు ఇష్టంలేదని, కానీ.. బాధితురాలికి న్యాయం జరగాలన్నదే తన అభిమతమని తెలిపారు.

## బాధితురాలికి అండగా కాంగ్రెస్: మహేశ్‌గౌడ్

భగీరథ్ కేసులో బాధితురాలికి కాంగ్రెస్ అండగా ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ అన్నారు. పోక్సో చట్టాన్ని తీసుకువచ్చిందే కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కేసు నుంచి భగీరథ్‌ను తప్పించాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. కాగా, ఇంటి దీపాన్ని చక్కదిద్దుకోలేని సంజయ్.. ఇక దేశాన్ని ఏం ఉద్ధరిస్తాడని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు.

## బాధిత కుటుంబాన్ని కలిసిన మహిళా నేతలు

బండి భగీరథ్ కేసుకు సంబంధించి బాధిత కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ మహిళా నేతలు ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నేరెళ్ల శారద, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కలిశారు. వారిని ఓదార్చి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివరాలను టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్‌కు నివేదించారు. దోషులపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు, బాధితురాలికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు. కాగా, కేంద్ర మంత్రి కొడుకైనా, ఇంకెవరైనా.. తప్పుచేస్తే శిక్ష అనుభవించాల్సిందేనని మంత్రి సీతక్క అన్నారు. భగీరథ్‌పై ఫిర్యాదు రాగానే పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారని, మహిళా అధికారితో విచారణకు సీఎం ఆదేశించారని గుర్తు చేశారు. కేంద్రమంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేసి వారం గడిచినా అరెస్ట్ చేయకపోవడాన్ని నిరసిస్తూ పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పేట్ బషీరాబాద్ పీఎస్ ముందు ఆందోళన చేపట్టారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని మేడ్చల్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాళ్లు బి.సంధ్య, జి.ఝాన్సీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి తన స్నేహితుడి కుమారుడిని కేసు నుంచి బయట పడేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిందితుణ్ని తక్షణమే చట్టప్రకారం శిక్షించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో చార్మినార్ బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. మరోవైపు పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ పరారీలో ఉన్నాడని, అతడు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటూ ఇందిరాపార్కు చౌరస్తా, అశోక్‌నగర్ చౌరస్తా ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం బండి సంజయ్, భగీరథ్ ఫొటోలతో కూడిన పోస్టర్లను అంటించారు.

# బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-మే13:

బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్‌టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

# రైతుల ఖాతాల్లోకి రూ.4,520 కోట్లు

- 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు..

**పౌరసఫరాల శాఖ అధికారుల వెల్లడి**

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే13:

2025-26 రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు పౌరసరఫరాల శాఖ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోంది. ఇప్పటి వరకు విజయవంతంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా కనీస మద్దతు ధర కింద రూ. 4,520 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. ల్గతులు సన్న మరియు దొడ్డు రకాల ధాన్యాన్ని భారీగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయగా, మిగిలిన 21 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యాన్ని సేకరించడం జరిగింది. 'రస్తుతం ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, భారీగా వస్తున్న ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఈ విస్తృతమైన క్షేత్రస్థాయి వ్యవస్థలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4,350 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 3,563 కేంద్రాలు, మరియు ఇతర అనుబంధ సంస్థల ద్వారా 662 కేంద్రాలు నడుపబడుతున్నాయి. కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగడానికి మరియు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని పూర్తిగా సంరక్షించడానికి, పౌరసరఫరాల శాఖ ముందస్తుగానే ఈ కేంద్రాల వద్ద 18.6 కోట్ల గన్నీ బ్యాగ్‌లను మరియు తగిన సంఖ్యలో టార్పాలిన్లను సిద్ధంగా ఉంచింది. క్షేత్రస్థాయిలో నిల్వల సమస్య తలెత్తకుండా మరియు కొనుగోలు కేంద్రాలు ప్రతిరోజూ కొత్త ధాన్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండేలా, పౌరసరఫరాల శాఖ వేగవంతమైన రవాణా కార్యకలాపాలను అమలు చేస్తోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా నేరుగా కేంద్రాల నుండి మిల్లులకు తరలించడానికి లారీలు, ట్రాక్టర్లు, డీసీఎంలతో కూడిన సుమారు 11,500 రవాణా వాహనాలను అందుబాటులో ఉంచింది. అంతేకాకుండా, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలను దగ్గరుండి పర్యవేక్షించడానికి, పారదర్శకతను నిర్ధారించడానికి కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద కూడా ప్రత్యేక అధికారులను వ్యూహాత్మకంగా నియమించింది. హమాలీల కొరతను అధిగమించడానికి, భారీగా వస్తున్న ధాన్యాన్ని సజావుగా నిర్వహించడానికి మరియు రైతుల ప్రయోజనాలను కాపాడుతూ కొనుగోళ్లను వేగవంతం చేయడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొనుగోలు కేంద్రాలు మరియు గోదాములలో ధాన్యం నిర్వహణ ఛార్జీలను అధికారికంగా క్వింటాల్‌కు రూ. 17/' కి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధానాలతో రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తోంది. ల్గతులు తమకు ఏవైనా సందేహాలు, సమస్యలు ఉన్నా లేదా సహాయం కావాలన్నా పౌరసరఫరాల శాఖకు చెందిన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1967 ను సంప్రదించాలని తెలిపింది.

# ఎస్ . హెచ్ 62 హైవే రోడ్డు పై మూసి వేసిన రోడ్డు క్రాసింగ్ ను పరిశీలించిన అధికారులు

**గతం లో రోడ్డు క్రాసింగ్ ను రీ ఓపన్ చేయాలని అధికారులకు వినతి పత్రం అందజేసిన 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి-అశోక్ చంద్ర**

**రోడ్డు క్రాసింగ్ ను రీ ఓపన్ చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు**

**హర్షం వ్యక్తం చేస్తున్న 3 వ డివిజన్ ప్రజలు**

నల్లగొండ బ్యూరో, మే 13 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ నగరపాలక సంస్థ 03 వ డివిజన్ పరిధి లోని పానగల్లు బైపాస్ నుండి మిర్యాలగూడెం వైపునకు వెళ్లే బైపాస్ రోడ్డు న ఉన్న లెప్రసి కాలినీ ,రిక్షా పుల్లర్స్ కాలనీ లో సుమారుగా 200 ల కుటుంబాలు నివాసం ఉన్నాయి. వారు కాలనీ లోకి వెళ్ళడానికి గతంలో రోడ్డు క్రాసింగ్ ను ఏర్పాటు చేశారు. కానీ సిగ్నల్ ఏర్పాటు చేయలేదు. అందువలన గత రెండు సంవత్సరాల క్రితం అక్కడ ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించాడు. అప్పటినుండి ఆ రోడ్డు క్రాసింగ్లు మూసివేసారు. ఆ సమస్య గురించి స్థానిక కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి ఈ విషయం పై హైదరాబాదు ఆర్ అండ్ బి ఈ.ఎన్.సి కి 24 మార్చి 2026 న దరఖాస్తు అందజేసారు. ఆ దరఖాస్తు



కు అధికారులు స్పందించి బుధవారం ఎస్ . హెచ్ 62 హైవే కన్స్ట్రక్షన్ వారు ఈ విషయం పై క్షేత్రస్థాయి లో పరిశీలించి, సమస్యను తెలుసుకొని త్వరలో లెప్రసి కాలనీ క్రాసింగ్ రీ ఓపన్ చేయుటకు అంగీకరించారని 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి-అశోక్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ..పాత పల్లె క్రాసింగ్ వద్ద నుండి పాతపల్లి, శేషమ్మ గూడెం,తానేదార్ పల్లి అల్లిగూడెం, కాజీరామారం, వెళ్లే ప్రయాణికులు అధికంగా ప్రయాణిస్తారని. ఈ రోడ్డు ను క్రాస్ అయ్యే సమయం లో ప్రమాదాలు జరుగుతున్నాయని. ఈ విషయం పై రోడ్డు కు స్పీడ్ బేకర్లు,ఏర్పాటు చేసి వాహనాలు నెమ్మదిగా వెళ్లే లా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. త్వరలో ఏర్పాటు చేస్తామని హైవే అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతపల్లి, శేషమ్మ గూడెం కు చెందిన గుండు కోటయ్య, పోకల అంజయ్య, వలశెట్టి మార్కొండయ్య, గాలి మురలి కొత్తపల్లి మల్లేష్, కొప్పు శ్రీను, పేర్ల చలమంద, సంతు, నాని , స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ జోనల్ ఆఫీస్‌లో ఘనంగా పూజా కార్యక్రమం

**- జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు**

మైలర్ దేవ్ పల్లి, మే 13 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ జోనల్ ఆఫీస్‌లో నూతన ఆఫీస్ ఛాంబర్ ప్రారంభోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని నాయకులు కోరారు. కార్యక్రమం అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్ వైస్ శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సిలిగే వెంకటేష్ . కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

మైలర్ దేవ్ పల్లి, మే 13 ( వార్త వేదిక సూర్య ) :



హైదర్ గూడ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయం నిర్మించి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో భజనలు, హారతులు నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.

## శ్రీరాంనగర్ కాలనీలో అగ్నిప్రమాదం..

**అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది**

మైలర్ దేవ్ పల్లి, మే 13 ( వార్త వేదిక సూర్య ) :



మణికొండ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ త్రివేణి స్కూల్ సమీపంలోని ఖాళీ ఓపెన్ ప్లాట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పంటించడంతో భారీగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న అపార్ట్మెంట్ వైపు దూసుకెళ్లడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమయానికి స్పందించిన ఫైర్ సిబ్బంది కారణంగా పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటన సమాచారం అందుకున్న మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అగ్నిప్రమాదాల నివారణపై జాగ్రత్తలుపాటించాలనిఅవగాహనకల్పించారు.కాలనీల్లో ఖాళీ స్థలాల్లో చెత్తకు నిప్పంటించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఖాళీ ప్రదేశాల పర్యవేక్షణ పెంచి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ మే 13 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం లోని సబావత్ తండా గ్రామపంచాయతీ కి చెందిన సబావత్ దంజి- జమ్లీ ల కుమార్తె సంగీత - సోమ్లాల్ ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**టీఎస్ ఎంఆర్పిఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుకుల సైదులు**

దేవరకొండ మే 13 (వార్తా వేదిక సూర్య ):-

చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి స్టేజి మీద ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇటుకలు తయారు చేస్తూ అక్కడే ఇటుక బట్టీలు కాలుస్తున్న యజమాని పై చట్టపరమైన చర్య తీసుకొని ఇటుక బట్టిని వెంటనే నిలిపి చేయాలని టీఎస్ ఎమ్మార్పిఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు డిమాండ్ చేశారు

చందంపేట మండలం పోలేపల్లి స్టేజి మీద ఇటుక బట్టి పెట్టడానికి మండల రెవిన్యూ డిపార్ట్మెంట్ ఎలాంటి పర్మిషన్ ఇవ్వకుండా మరియు విద్యుత్ డిపార్ట్మెంట్ కరెంటు ఏ విధంగా సప్లై చేస్తుంది పోలేపల్లి గ్రామ పాలకవర్గం ఎలాంటి పర్మిషన్ ఇవ్వకుండానే ఇటుక బట్టి పెట్టడానికి ఎలాంటి పర్మిషన్ మండల పరిషత్ మండలంలో పర్మిషన్ లేకుండా పాలకవర్గం పర్మిషన్ లేకుండా పోలేపల్లి గేటు మీద ఇటుకలను తయారు చేస్తూ ఇక్కడ బట్టీలను ఎలా కాలుస్తారు అని గ్రామ ప్రజలు అడుగుతే యజమాని మీ ఇష్టం వచ్చినవారికి ఫిర్యాదు చేసుకోండి నేను అలానే నడిపిస్తా అనడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు ఇటుక బట్టీల ద్వారా వచ్చే పొగ స్టేజి వద్ద నివసిస్తున్న స్టేజ్ వద్ద నివసిస్తున్న ప్రజలకు మరియు పోలేపల్లి గ్రామంలో నివసిస్తున్న ప్రజలు పీల్చుకోని ఊపిరితిత్తులు కరాబై అనారోగ్యానికి గురవుతున్నారు వాటి వాసనకు గ్రామ ప్రజలు క్యాన్సర్ మరియు వివిధ అనారోగ్యాల గురయ్యేఅవకాశం ఉన్నందున జిల్లా అధికారులు వెంటనే స్పందించి పోలేపల్లి గ్రామ ప్రజలకు న్యాయం చేయగలరని టీఎస్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు అందుగుల సైదులు ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నారు




# చందంపేట మండలంలో రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్**

దేవరకొండ మే 13 ( వార్తా వేదిక సూర్య ):-

చందంపేట, మండలంలోని రెండుసార్లు ఫోటో తీసే విధానాలు రద్దుచేసి ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వం డిమాండ్ చేశారు చందంపేట మండలం గాగిలాపురం గ్రామములో ఉపాధి కూలీలకు వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యం అని వారు తెలిపారు ఉపాధి పనులు ఫీల్డ్ అసిస్టెంట్ లేని కారణంతో పనులు ప్రారంభించకపోవడం వల్ల ఉపాధి కూలీలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం పేదలపై కక్షగట్టి ఉపాధి పనులు తీసివేయాలని ఉద్దేశంతో ఉదయం సాయంత్రం రెండుసార్లు ఫోటోలు విధానం తీసుకురావడం జరిగింది అని వారు తెలిపారు ఈ విధానం వల్ల అడవుల్లో గుట్టల్లో పని దగ్గర ఫోను సిగ్నల్స్ సరిగా లేక పోటోలు అప్లోడ్ కావడం లేదు. దీని ఫలితంగా పనిచేసిన కూలీలకు పనికి రానివారుగా రికార్డులు నమోదు అవుతుందని ఈ ఫోటో విధానాన్ని రద్దు చేయాలని తక్షణమే పనులు ప్రారంభించాలని పని ప్రదేశంలో మంచినీళ్లు టెంట్లు ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య మండల కార్యదర్శి మాసారం సీనయ్య కూలీలు అలివేలు శివకర్ బాలయ్య కరుణాకర్ అనిత కవిత తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్



దేవరకొండ మే 13 (వార్త వేదిక సూర్య ):-

పి ఏ పల్లి మండల కేంద్రానికి చెందిన చెందిన పోతెం సాయిలు - కమలమ్మ గార్ల కుమార్తె కృపారాణి - రంజిత్ లా వివాహ వేడుకల్లో భాగంగా బుధవారం నాడు , పి ఏ పల్లి మండల కేంద్రంలో శరత్ మినీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ బి దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో మద్దిమడుగు సాయి రవి తదితరులు పాల్గొన్నారు




## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ గురు దత్తాత్రేయ మహా స్వామి అర్చన

**- అష్టోత్తర పూజకు భక్తులకు ఆహ్వానం**

మైలర్ దేవ్ పల్లి, మే 13 ( వార్త వేదిక సూర్య ) :

మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గురువారం సందర్భంగా శ్రీ గురు దత్తాత్రేయ మహా స్వామి వారికి ప్రత్యేక అర్చన, అష్టోత్తర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ప్రతి గురువారం నిర్వహించే గురు దత్తాత్రేయ స్వామి పూజలకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని, భక్తి విశ్వాసాలతో పాల్గొనే వారికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి కలుగుతాయని పండితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ, మంగళహారతులు, తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సమీప ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 13 (వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య పంక్షన్ హాల్ జరిగిన అరుణ్ కుమార్ - పావని ల వివాహ వేడుకలలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట దేవరకొండ మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్,బొడ్డుపల్లి కృష్ణ, తౌఫిక్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు



# అర్మ్డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఏ. ఆర్.ఎస్ ఐ లకు ఆర్.ఎస్.ఐ లుగా పదోన్నతి

నల్లగొండ బ్యూరో, మే 13 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా అర్మ్డ్ రిజర్వ్ (ఏ. ఆర్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఆర్ఎస్ఐలు హతిరామ్, వెంకటరాములుకు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఆర్. ఎస్. ఐ) లుగా పదోన్నతి లభించిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన అధికారులకు స్టార్‌లను అందజేసి అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు అనేవి కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా బాధ్యతలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, చట్ట పరిరక్షణలో న్యాయబద్ధంగా, పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. శాఖ ప్రతిష్టను పెంచే విధంగా సేవలు అందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ పదోన్నతి పొందిన అధికారులకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ శాఖకు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో జేబీ రోడ్డులో వ్యాపార సదుపాయ షాపులను ప్రారంభించిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి

దేవరకొండ మే 13 (వార్తా వేదిక సూర్య ):-





నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాట్లు చేసిన వ్యాపార సదుపాయాలు అనుగుణంగా జేబి రోడ్డులో 4 షాపులు ను ప్రారంభించిన సర్పంచి యుగంధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారాలకు అనుకూలమైన షాపులను కొండమల్లేపల్లి జేబి రోడ్డులో షాపులను అద్దెకు ఇవ్వబడునని ఆయన అన్నారు కొండమల్లేపల్లి ప్రజలు ఈ అవకాశాన్ని ప్రజలు వ్యాపారస్తులు ఉపయోగించుకొవలని అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈ ఓ డాకు నాయక్ ఉపసర్పంచ్ పద్మ వెంకటయ్య వార్డు నెంబర్స్ ఊరే నరేష్ బిజిలి లింగం బత్తుల మమత విజయ్ ముచ్చర్ల మాధవి కరుణాకర్ మౌలానా పర్వత కొండల్ వస్కల స్వప్న శ్రీను అందుగుల పూజ వెంకటేష్ వస్కల బక్కులయ్య గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు



## ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడుతూ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





నల్గొండ టౌన్ మే 13 (వార్త వేదిక సూర్య)

రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటానికి నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పరిధిలోని వసుంధర,ఆర్.ఎస్.వి, అనంతసాయి,పారాబాయిల్డ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ పరిస్థితిని సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మొదటి ప్రాధాన్యతతో అన్లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. మిల్ పాయింట్‌కు వచ్చిన ప్రతి లారీని 12 గంటల లోపు అన్లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం లేదా రైతులకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరఫున ప్రతి మిల్ పాయింట్ వద్ద ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా కొంతమంది కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, మధ్యవర్తులు రైతులను మోసం చేస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. రైతుల కష్టార్జిత ధాన్యంపై ఎలాంటి అక్రమాలు, దోపిడీలు, బెదిరింపులు జరిగినా సహించబోమని స్పష్టం చేశారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో "తాలు" పేరుతో ఒక్కో ధాన్య బస్తాకు రెండు నుంచి మూడు కిలోల వరకు అధిక తూకం వేస్తూ రైతులను నష్టపరుస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. అదేవిధంగా మిల్లులకు ధాన్యం చేరుకున్న తర్వాత బస్తా కొద్దీ కటింగ్‌లు వేయడం, నాణ్యత పేరుతో రైతులపై అనవసర ఒత్తిడి తీసుకురావడం, "ఏ గ్రేడ్ ధాన్యాశీ అని నిర్ధారించి ట్రక్ సీట్ రాసి మిల్లుకు పంపించిన తర్వాత మిల్లర్లు బి గ్రేడ్ కింద దిగుమతి చేసుకుంటామని రైతులను ఇబ్బంది పెడుతూ క్వింటాల్‌కు రూ.20 వరకు తగ్గించి చెల్లింపులు చేయడం వంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఇది చాలదన్నట్లు కొంతమంది లారీ యజమానులు, హమాలీలు బస్తాకు అదనంగా రూ.2 చెల్లిస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రైతుల బలహీన పరిస్థితిని ఆసరాగా చేసుకుని డబ్బులు డిమాండ్ చేయడం, బలవంతపు వసూళ్లకు పాల్పడడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ప్రతి అధికారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, రవాణాదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతుల నుండి ఎలాంటి అక్రమ వసూళ్లు చేసినా, అధిక తూకం వేయించినా, కటింగ్‌లు పెట్టినా, చెల్లింపుల్లో మోసాలకు పాల్పడినా సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే రైస్ మిల్లర్లు ప్రభుత్వ ధాన్యానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రైవేట్ ధాన్యాన్ని ముందుగా దించుకుంటే లేదా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న పది రోజుల పాటు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని, ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎవరైనా ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, అదనపు వసూళ్లు, బెదిరింపులు, మోసాలకు గురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, ఎస్బి సీఐ ఆదిరెడ్డి,రూరల్ సిఐ పి.ఎన్.డి ప్రసాద్,రూరల్ ఎస్.ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల్లో భాగంగా నేడు ఎంజీయూలో సిలబస్ సంస్కరణలు పై డిగ్రీ అధ్యా పకులకు అవగాహన



నల్గొండ టౌన్ మే 13 (వార్త వేదిక సూర్య)

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తె లం గాణ ఉన్నత విద్యా మండలి చై ర్మన్ ఆచార్య బాలకృష్ణారె డ్డి మాట్లాడుతూ ప్రపంచం ప్రస్తుతం మార్పుల దశలో విద్యా రంగం సైతం ప రివర్తనకు మినహాయింపు కాదని ఈ మా రుతున్న కాలంలో భారతదే శానికి ఉన్న నిజమైన సంపద యువత అని రాబోయే రెండు,మూడు దశాబ్దాలు అపార మైన మానవ వ నరులతో భారతదేశానికి స్వర్ణయు గాన్ని అందించే గొప్ప అవకాశమ ని, సంస్కరణలతోనే సవాళ్లకు పరి ష్కారాలు సాధ్యమని తెలంగాణ ఉన్నత విద్యా మండ లి ఛైర్మన్ పేర్కొన్నారు.

విద్యా నాణ్యతను మరింత మెరు గుపరచాలంటే అన్ని భా గస్వామ్య వర్గాలను కలుపుకొని ముందుకె ళ్లాల్సిన అవస రం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఉన్నత విద్యలో సాంకే తికత వినియోగం అత్యంత కీలకమని పేర్కొన్న ప్రొఫెసర్ బాల కృష్ణారెడ్డి, డిగ్రీ స్థాయిలో బోధనలో కనీసం 15 శాతం నుంచి 20% వరకు టెక్నాలజీని సమన్వయం చేయాలని సూచించారు

విద్యను ఆధునీకరించడంతో పా టు, విద్యార్థులను భవిష్య త్ అవ సరాలకు సిద్ధం చేయాలంటే కొత్త పద్ధతులు, డిజిట ల్ సాధనాలు, ఆ న్‌లైన్ వనరుల వినియోగం పెరగాల్సి ఉం దన్నారు.భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రగతి సా ధించినప్పుడే ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని ఆయన అ న్నారు. విమానయానం, రక్షణ, వ్యవసాయం, మార్కెటింగ్, విపత్తు నిర్వహణ, సముద్ర పరిశోధన, సముద్ర గర్భ పరిశోధనలు వంటి అనేక కొత్తరంగాల్లో అవకాశాలు వేగంగా విస్త రిస్తున్నాయని వివరించారు.

విద్యార్థులు ఈ కొత్త అవకాశాలను గుర్తించి, వాటికి అను గుణంగా త మ నైపుణ్యాలను అభివృద్ధి చేసు కోవాలని ఆ యన పిలుపునిచ్చారు. భవిష్యత్ అవసరాలను దృ ష్టిలో ఉంచుకొని రూపొందిస్తున్న కొత్త సిలబస్‌లో సాంకేతికత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్,చట్టం-విధానం-ప్రభుత్వం, పరిశోధన అనే నాలుగు ముఖ్య భాగాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆ యన తెలిపారు. ఈ సిలబస్ విద్యార్థులను కేవలం పాఠ్యాం శాలకే పరిమితం చేయకుండా, ఇం టర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, ఫీల్డ్ స్టడీ లు, కేస్ స్టడీల ద్వారా ప్రాక్టికల్ అ నుభవాన్ని అం దించేలా రూపుదిద్దుకుంటుందన్నారు.

అలాగే, కృత్రిమ మేధస్సు మరి యు విద్యారంగంలో వస్తు న్న కొత్త మార్పులను నిరంతరం అధ్యయనం చేసి, అభివృ ద్ధి చెందుతున్న సాంకేతికతను అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొ న్నారు. విద్యారంగం భవిష్యత్ స వా ళ్లను ఎదుర్కొని అవకాశాలను సృష్టించే దిశగా ముందుకు సాగాల ని ఆయన ఆకాంక్షించారు.ప్రపంచ పోటీని ఎదుర్కొ ని భారత విద్యా ర్థులను గ్లోబల్ లీడర్స్‌గా తీర్చిదిద్ద డంలో అధ్యాపకుల పాత్ర అత్యం త కీలకమని ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యారంగంలో నాణ్యత, నైపు ణ్యం, పరిశోధన, సాంకేతిక తల సమన్వయం ద్వారా మాత్రమే సమాజాభివృద్ధి సాధ్య మవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపకు లపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆ చార్య కొప్పుల అంజిరెడ్డి అధ్యా ప కులు, సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో అన్నదాతల అవస్థలు

నల్గొండ టౌన్ మే 13 (వార్త వేదిక సూర్య)

గల మండలాలు నార్కెట్ పల్లి .చిట్యాల. కనగల్లు తిప్పర్తి మండలాలకు సంబంధించిన రైతులు ట్రాన్స్ఫార్మర్ ల కొరకు అగ్రికల్చర్ డీడీలు కట్టిన రైతులు నేటికీ సంవత్సరం కావస్తున్న బిగించిన ట్రాన్స్ఫార్మర్ లు అగ్రికల్చర్ సీనియార్టీ సాకుతో సంవత్సరం నుండి కాలయాపన చేస్తున్న అధికారులు ఇప్పుడు వరి కోతలు అయిపోయినాయి వర్షాకాలం తూకాలు పోయడానికి సీజన్ వచ్చి నెత్తిమీద కూసున్నది రైతులకు ట్రాన్స్ఫార్మర్లు బిగించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నసబ్ డివిజన్ అధికారులు కనగల్లు ఏఈ నార్కెట్ పల్లి ఏఈ. చిట్యాల వీరి బదిలీల సాకుతో రైతులకు తప్పని బాధలు అధికారులు సత్వరమే పై అధికారులు స్పందించి ఈ రైతులందరికీ సకాలంలో స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు .వైర్లు. లాగి రైతులని ఆదుకోవాలని పై అధికారులను కోరుతున్నారు

# ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్ష కు హాజరు కానున్న నలుగురు రాష్ట్ర మంత్రులు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.

నల్లగొండ బ్యూరో, మే 13 (వార్తా వేదిక సూర్య )



రబీ ధాన్యం సేకరణ లో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడంతో పాటు, ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ పై సమీక్షించేందుకు గాను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రులు గురువారం ఉదయం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10 గంటల 40 నిమిషాలకు నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానం చేరుకుంటారని, అనంతరం 10 గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ, నిర్వహణపై ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, ధాన్యం సేకరణకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కార్యక్రమాలు

దేవరకొండ మే 13 (వార్తా వేదిక సూర్య)

ఉదయం 8.00గంటలకు దేవరకొండ మండలం గన్యానాయక్ తండాలో శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొంటారు. ఉదయం 9.00గంటలకు దేవరకొండ పట్టణంలోని 3వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు

ఉదయం 9:30 గంటలకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేస్తారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 12:00 గంటలకు నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్ లో గౌరవ నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారు,జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశంలో పాల్గొంటారు.

# అభివృద్ధికి పునాది విద్య

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి
### ప్రజాప్రతినిధులు కృషి చేయాలి
### శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి







**నల్లగొండ బ్యూరో, మే 13 (వార్తా వేదిక సూర్య )**

అభివృద్ధికి పునాది విద్య అని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ టిటిడిసి లో నియోజకవర్గ స్థాయి సర్పంచులు, కార్పొరేటర్లు మరియు ప్రజాప్రతినిధులకు విద్యపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 8 శాతం విద్య కోసం కేటాయిస్తున్నదని తెలిపారు. ప్రతి సర్పంచ్, కార్పొరేటర్ నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యా బోధన, మౌలిక వసతులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 19 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 39 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడికి 30 మంది విద్యార్థులు ఉండాల్సి ఉన్నా ప్రస్తుతం 15 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. గతంలో టీచర్లు గ్రామాల్లోనే ఉండి విద్యార్థులతో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.

ప్రభుత్వం విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యా కిట్‌లు, యూనిఫామ్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం గా విద్యా వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయులు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 98.47 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ కూడా అందిస్తున్నదని వెల్లడించారు.జిల్లాలో 43 పీఎం శ్రీ పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నందున బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని చెప్పారు.

పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు దోహదం చేస్తున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ కోరారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎన్నో నిధులను కేటాయిస్తున్నదని, విద్యతో సమాజంలో మార్పు వస్తుందని, పేద విద్యార్థులకు ఇంటిగ్రేట్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ లు, ల్యాబ్స్ ఉన్నాయని,తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ పున్నా జ్ఞానేశ్వరి,సర్పంచులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## భర్తపై పోక్సో కేసు..

### విడుదల చేయాలంటూ టవర్ ఎక్కిన యువతి,

**లక్నో:** ఒక జంట ఇంటి నుంచి పారిపోయి పెళ్లి చేసుకున్నారు. యువతి తల్లి ఫిర్యాదుతో యువకుడిపై కిడ్నాప్‌తోపాటు పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్ట్ చేసిన ఆ వ్యక్తిని కోర్టుకు తరలిస్తుండగా ఆ యువతి టవర్ ఎక్కింది. (ఒశీఖఅ ఎశ్రీఅఎఎర్ శీఒవఠీ) తన భర్తను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 2025 అక్టోబర్‌లో య–ువతీ, యువకుడు కలిసి తమ ఇళ్ల నుంచి పారిపోయారు. వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు.

కాగా, తన కుమార్తెను కిడ్నాప్ చేసినట్లు యువతి తల్లి ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో యువతి మైనర్ కావడంతో కిడ్నాప్‌తో పాటు పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

మరోవైపు మే 12న జైలులో ఉన్న ఆ వ్యక్తిని కేసు విచారణ కోసం కోర్టుకు తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆ యువతి, పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న హై టెన్షన్ ట్రాన్స్‌మిషన్ టవర్ ఎక్కింది. తన భర్తను విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేసింది.

ఇది తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆ యువతికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో కోర్టు అనుమతితో ఆ వ్యక్తిని అక్కడకు తీసుకువచ్చారు. తన భర్తను చూసిన తర్వాత ఆ యువతి టవర్ నుంచి కిందకు దిగింది. ఆ తర్వాత వారిద్దరూ కౌగిలించుకుని భావోద్వేగంలో మునిగిపోయారు.

అనంతరం పోలీసులు ఆ వ్యక్తిని జైలుకు తరలించారు. టవర్ ఎక్కి నిరసన తెలిపిన ఆ యువతికి నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ ఇస్తామని పోలీస్ అధికారి తెలిపారు. బాలీవుడ్ పాత సినిమా షోలేను తలపించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## కొనుగోలు కేంద్రాల్లో ఎండలోనే రైతుల నిరీక్షణ





**రాయపోల్, మే 13:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి కోతలు ముమ్మరంగా సాగుతుండటంతో కేంద్రాలకు భారీగా ధాన్యం చేరుతోంది. దీంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోతున్నాయి. అయితే తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత తీవ్రంగా ఉండటంతో తూకం పూర్తయిన ధాన్యం రోజులు గడిచినా అక్కడికక్కడే పేరుకుపోతోంది. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రైతులు ధాన్యం వద్దే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఎర్రటి ఎండలో రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి. ఇక కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస వసతులు కూడా లేకపోవడంతో సమస్యలు మరింత పెరుగుతున్నాయి. తాగు నీరు, నీడ, కూర్చునే ఏర్పాట్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు జల్లిపడితేనే ఐకేపీ సిబ్బంది ధాన్యం తూకం వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్రాల్లో జల్లిక కొరత కూడా తీవ్రంగా ఉండటంతో కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. ధాన్యం తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే లారీల సంఖ్య పెంచి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటన అత్యంత దురదృష్టకరం

**-నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు**

**-పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడింది.**

**-పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైంది.**

**-2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైంది.**

**-జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారింది.**

**దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసింది**

**-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



**దేవరకొండ మే 13 (వార్త వేదిక సూర్య ):-**

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ (చీజుజు) పరీక్ష పేపర్ లీక్ ఘటన అత్యంత దురదృష్టకరం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని ఆయన అన్నారు.పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడింది అని ఆయన అన్నారు.పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైంది అని ఆయన తెలిపారు.2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైంది అని ఆయన గుర్తు చేశారు.జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారింది అని ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసింది అని ఆయన అన్నారు.ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలి ఆయన కేంద్ర ప్రభుత్వానికి కోరారు.అలాగే సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి అని కోరారు.నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలి అని అన్నారు.



## కర్ణాటక సంచలన నిర్ణయం..

### విద్యాసంస్థల్లో హిజాబ్ ధరించేందుకు అనుమతి

కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హిజాబ్ సహా మతపరమైన దండలు వంటి వాటిని విద్యాసంస్థల్లో అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. వీటిని నిషేధిస్తూ బీజేపీ ప్రభుత్వం 2022లో తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్లు, కాలేజీలు వంటి విద్యాసంస్థల్లో డ్రెస్ కోడ్ అమలుపై నూతన విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.

దీని ద్వారా విద్యాసంస్థల్లో ఇటు క్రమశిక్షణ, అటు రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కును సమతుల్యం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. తాజా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫాం ధరించాల్సిందే. దీంతోపాటు పరిమితంగా మతపరమైన, సాంప్రదాయబద్ధమైన డ్రెస్సులు, మాలలు వంటి వాటిని ధరించేందుకు అనుమతించింది. దీని ప్రకారం.. విద్యార్థులు టర్బన్స్, తలపాగాలు, హిజాబ్, రుద్రాక్షలు, శివధార మాలలు వంటివి ధరించవచ్చు. అలాగే, యూనిఫాం కూడా ఉండాల్సిందే. అలాగే, వీటిని ధరించారనే కారణంతో విద్యాసంస్థల్లోకి, తరగతి గదిలోకి ఎవరికీ అనుమతి నిరాకరించకూడదు.

అలాగే, వీటిని యూనిఫాంలకు బదులుగా కూడా భావించకూడదు. అలాగే, ఇవేవీ క్రమశిక్షణ, గుర్తింపు, భద్రత విషయంలో రాజీపడేలా ఉండకూడదు. ఇదే సమయంలో విద్యార్థులు ఇలాంటి మతపరమైన వాటిని ధరించేలా బలవంతం చేయకూడదు. 1983, కర్ణాటక విద్యా చట్టం ప్రకారం.. విద్యాసంస్థల్లో క్రమశిక్షణ తగ్గకూడదు. ఇక.. 2022లో విద్యాసంస్థల్లో హిజాబ్ వంటి మతపరమైన వాటిని నిషేధిస్తూ అప్పటి బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో భారీ వివాదం చెలరేగింది.

# ‘మేల్కొండి, పోరాడండి’..

### నీట్ లీక్‌పై జెన్ జెడ్‌కు కేజ్రీవాల్ పిలుపు



**న్యూఢిల్లీ:** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పేపర్ లీక్, రద్దుపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (ూాతీజఉఅఅస ఖవయతీఅఝశ్రీ) స్పందించారు. ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జెన్ జెడ్ మేల్కోవాలని, అన్యాయం, కేంద్ర దుష్పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు తన సోషల్ మీడియాలో ఒక వీడియోను ఆయన పోస్ట్ చేశారు.

2014లో ప్రధాని మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో 93 పేపర్ లీక్‌లు జరిగినట్లు కేజ్రీవాల్ ఆరోపించారు. ఎగ్జామ్ లీక్‌లలో చాలా వరకు రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్ వంటి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలున్న బీజేపీ రాష్ట్రాలలోనే జరిగాయని విమర్శించారు.

కాగా, ప్రస్తుత నీట్ పేపర్ లీక్ వల్ల సుమారు ఆరు కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైదని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. ‘కాబట్టి, నేను జెన్ జెడ్ ను అడుగుతున్నా. ఇది ఇలాగే కొనసాగుతుందా, లేక మీరు ఏదైనా చేస్తారా?’ అని ప్రశ్నించారు. ‘బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రభుత్వాలను జనరేషన్ జెడ్ గద్దె దింపగలిగినప్పుడు, మన అవినీతిపరులైన (బీజేపీ) నాయకులను జైలుకు పంపలేరా?’ అని నిలదీశారు.

మరోవైపు ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులపై జరుగుతున్న దర్యాప్తు కేవలం కంటితుడుపు చర్యేనని కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రతి ఏటా సీబీఐ కొంతమందిని అరెస్టు చేస్తుందని, అయితే వారు ఆ తర్వాత విడుదలయ్యి మళ్లీ పేపర్ లీకేజీ కుట్రకు పథకం రచిస్తున్నారని విమర్శించారు. సీబీఐ దర్యాప్తు జరిపితే తమకే చిక్కులు తప్పవన్న ఉద్దేశంతో ఎన్డీయే ప్రభుత్వం దానికి అనుమతి ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.



# పాకిస్తాన్‌లో చమురు సంక్షోభం..

## రాత్రి 9 తర్వాత గ్యాస్ సరఫరా బంద్

పాకిస్తాన్‌లో చమురు సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. దేశంలో అవసరాలకు సరిపడా చమురు లభించడం లేదు. దీంతో గ్యాస్ వినియోగంపై కఠిన నిర్ణయాల్ని అమలు చేస్తోంది పాక్ ప్రభుత్వం. పాకిస్తాన్‌లోని ప్రధాన నగరమైన కరాచీలో రాత్రి తొమ్మిది తర్వాత గ్యాస్ సరఫరాను ప్రభుత్వం నిలిపివేసింది.

అక్కడ ప్రభుత్వమే ఇండ్లకు ఎల్‌ఎన్‌జీని సరఫరా చేస్తోంది. గతంలో నిరంతరం గ్యాస్ సరఫరా జరిగేది. కానీ, ప్రస్తుతం రోజూ పరిమితంగా మాత్రమే గ్యాస్ సరఫరా అవుతోంది. రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం కొద్దిసేపు మాత్రమే గ్యాస్ అందిస్తోంది. దీంతో చాలా మంది గ్యాస్ సరఫరా కోసం ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సరఫరా జరిగినప్పుడే వంటలు చేసుకుంటున్నారు. ఇక, రాత్రి 9 తర్వాత గ్యాస్ సరఫరాను ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో రాత్రి 9 తర్వాత వంట చేసుకునేందుకు అవకాశం లేదు. ఈ లోపే వంట చేసుకుని తినాల్సి వస్తోంది. గ్యాస్ అందుబాటులో ఉన్న సమయంలోనే వంట పూర్తి చేసుకునేందుకు అక్కడి మహిళలు తంటాలు పడుతున్నారు.

త్వరగా వంట చేసుకుని తినకపోతే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం టీ చేసుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నట్లు అక్కడి గృహిణులు చెబుతున్నారు. గ్యాస్ సరఫరాకు అనుగుణంగా తమ షెడ్యూల్స్ మార్చుకోవడం అక్కడి వారికి కష్టంగా మారింది. భోజన వేళలు కూడా గ్యాస్ సరఫరాపైనే ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా చమురు సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. ఇరాన్ యుద్ధం ఇంకా కొనసాగితే, పాకిస్తాన్‌లో మరింత చమురు సంక్షోభం తప్పదు.

# పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

హైదరాబాద్ : వార్త వేధిక సూర్య

రాష్ట్రంలోని బీసీ గురుకుల, బీసీ హాస్టల్‌లో ఉంటూ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకు ఈనెల 14న ప్రతిభా పురస్కారాలు అందిస్తుందని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

పదో తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంజారా హిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కారాలు అందిస్తున్నామని వివరించారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభావంతులైన 508 మంది విద్యార్థులను సన్మానిస్తామన్నారు.

పదో తరగతి ఫలితాలలో మహాత్మా జ్యోతిభా ఫూలే నుంచి 147 మంది విద్యార్థులు (576 కటాఫ్), బీసీ హాస్టల్ విద్యార్థులు 67 మంది (550 కటాఫ్) కి మొత్తం 214 మంది విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం 137 మంది విద్యార్థులు (988 కటాఫ్/1000), 28 మంది బీసీ హాస్టల్ విద్యార్థులు మొత్తం 165 మంది విద్యార్థులను సత్కరిస్తామని అన్నారు.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (467/437/493 కటాఫ్) సాధించిన 107 మంది

ఎంజేపీ విద్యార్థులు, 22 మంది బీసీ హాస్టల్ విద్యార్థులు మొత్తం 129 మంది విద్యార్థులను సన్మానిస్తామని ఆయన తెలిపారు.

# సిట్ విచారణకు హాజరవుతా..

## పేట్‌బషీరాబాద్ పోలీసులకు బండి భగీరథ్ మెయిల్

పోక్సో కేసులో నిందితుడిగా ఉండి తప్పించుకు తిరుగుతున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పేట్ బషీరాబాద్ పోలీసులకు ఒక మెయిల్ చేశాడు. తాను ఎల్లుండి (శుక్రవారం) సిట్ విచారణకు హాజరవుతానని ఆ మెయిల్‌లో పేర్కొన్నాడు. నిజానికి బండి భగీరథ్ సిట్ బుధవారం సిట్ విచారణకు హాజరుకావాలంటూ సిట్ అధికారులు ఈ నెల 12న నోటీసులు జారీచేశారు.

సిట్ నోటీసుల ప్రకారం.. భగీరథ్ ఇవాళ మధ్యాహ్నం 2.00 గంటలకు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే పరారీలో ఉన్న భగీరథ్ ఈ విచారణకు డుమ్మా కొట్టాడు. అయితే సిట్ విచారణకు పిలిచిన గడువు ముగిసిన తర్వాత మూడు గంటలకు ఆయన పేట్‌బషీరాబాద్ పోలీసులకు మెయిల్ చేశాడు. తాను శుక్రవారం పూర్తి సాక్ష్యాధారాలతో సిట్ విచారణకు వస్తున్నానని ఆ మెయిల్‌లో తెలియజేశాడు. ఈ కేసులో తాను సిట్‌కు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్ : రాష్ట్రంలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల ( ఞుఘ ఖఅస ాతీసవతీ )పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్ ( ఐ+ూ జం ాూఖఅఘ ) స్పష్టం చేశారు. బుధవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జఉఎ ఔ ాశీఝ్రీ +బఱసవం

ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ నెల 27న జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరిం చారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి కె. ఇలంబర్తి, డైరెక్టర్ గోపి, శాంతిభద్రతల డీజీపీ మహేష్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపుడిలో వంతెన ప్రారంభం



**- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన పొన్నెకంటి కుటుంబ సభ్యులు అభినందనీయులు**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

జూలూరుపాడు, మే 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ నూతనంగా నిర్మించిన వంతెనను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. సుమారు రూ.7 లక్షల వ్యయంతో గ్రామంలోని ప్రజల అవసరాల కోసం ఈ వంతెన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామస్తుల సౌకర్యం కోసం వంతెన నిర్మించాలని పొన్నెకంటి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సమాజం పట్ల బాధ్యతతో, సేవా దృక్పథంతో సొంత నిధులను వెచ్చించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావడం గొప్ప విషయమని ఆయన ప్రశంసించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాయకులు కాళ్లూరు వెంకటేశ్వరరావు, కొమ్మిని పాండురంగారావు, దుద్దుకూరి సుమంత్, కొమ్మిని నాగేశ్వరరావుతో పాటు పలువురు గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రూడాయిల్ సంక్షోభం కొనసాగితే దేశంలో చమురు ధరల పెంపు తప్పదు: ఆర్బీఐ గవర్నర్

దేశంలో పెట్రో ధరల పెంపుపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. మిడిల్ ఈస్ట్ వార్, క్రూడాయిల్ ధరల పెరుగుదల కారణంగా దేశంలో పెట్రో ధరలు క్రమంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని, ద్రవ్యోల్బణం, చమురు దిగుమతులపై ప్రభావం తప్పదని అభిప్రాయపడ్డారు.

స్విట్జర్లాండ్‌లో జరిగిన స్విస్ నేషనల్ బ్యాంక్ అండ్ ద ఇంటర్నేషనల్ మానెటరీ ఫండ్ సదస్సులో సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా చమురు ధరల పెరుగుదల ప్రభావం నుంచి ప్రభుత్వం ప్రజల్ని నిరంతరం రక్షించలేదన్నారు. నిరంతరం ధరల పెరుగుదల కొనసాగితే, ప్రభుత్వం దేశంలో పెట్రో ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకునేందుకు ఎంతో సమయం పట్టదన్నారు. ఇప్పటికే చమురు ధరల్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాల్ని తగ్గించిందని గుర్తు చేశారు. ఆయిల్ కంపెనీల నష్టాలను ప్రభుత్వం భరిస్తూ వస్తోందని, ధరల్ని అదుపులో ఉంచుతోందని వెల్లడించారు. అయితే, ప్రభుత్వం ఎంతకాలం ఈ పని చేయగలదనేది సందేహమన్నారు. దేశానికి చమురు అందించే హార్ముజ్ జలసంధిని ఇరాన్, అమెరికా మూసేసిన నేపథ్యంలో చమురు రవాణా జరగకుండా, సంక్షోభం తలెత్తింది. మరోవైపు దేశంలో చమురును పొదుపుగా వాడాలని ప్రధాని మోదీ ఇటీవల ప్రజలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# గుండె జబ్బులకు కేవలం కొలెస్ట్రాల్, బీపీ మాత్రమే కాదు, ఇవి కూడా కారణమే.. హెచ్చరిస్తున్న వైద్యులు..

గుండె జబ్బులు అంటే చాలామంది వెంటనే కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, ధూమపానం లేదా వ్యాయామం లేకపోవడం వంటి కారణాలనే గుర్తు చేసుకుంటారు. అయితే వైద్య నిపుణులు ఇప్పుడు మరో కీలక అంశంపై హెచ్చరిస్తున్నారు. శరీరంలో నిశ్శబ్దంగా ఉండే హార్మోన్ల అసమతుల్యతలు కూడా గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలవని వారు చెబుతున్నారు. ముఖ్యంగా గుండె పరీక్షలు సాధారణంగానే కనిపించినా, లోపల హార్మోన్ సమస్యలు గుండెకు ముప్పు కలిగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. హార్మోన్లు శరీరంలోని రసాయన సందేశ వాహకాలు. ఇవి మెటబాలిజం నుంచి గుండె స్పందన వరకు అనేక కీలక పనులను నియంత్రిస్తాయి. ఈ హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటే ప్రభావం ఒక్క భాగానికే పరిమితం కాకుండా మొత్తం శరీరంపై పడుతుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యంపై దీని ప్రభావం నెమ్మదిగా కనిపించకుండా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

**థైరాయిడ్ సమస్యలు ఉంటే..**

థైరాయిడ్ సమస్యలు గుండె ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపే ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తిస్తున్నారు. హైపోథైరాయిడిజం అంటే థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉండటం, హైపర్‌థైరాయిడిజం అంటే అధికంగా ఉండటం ఈ రెండూ గుండెకు హానికరమే. థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉంటే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి రక్తనాళాలు గట్టిపడే ప్రమాదం ఉంటుంది. అదే హార్మోన్ అధికంగా ఉంటే గుండె వేగంగా కొట్టుకోవడం, హృదయ స్పందనలో అసమతుల్యత, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయి. ఇలాంటి థైరాయిడ్ సమస్యల లక్షణాలు చాలాసార్లు గుర్తించకుండా పోతాయి. అలసట, బరువు పెరగడం లేదా తగ్గడం, శక్తి లేకపోవడం వంటి లక్షణాలను చాలామంది ఒత్తిడి లేదా వయసు ప్రభావంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు.

**ఒత్తిడి హార్మోన్ ప్రభావం..**

ఇక కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ కూడా గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఒత్తిడిని ఎదుర్కొనే సమయంలో కార్టిసాల్ ఉపయోగపడుతుంది. కానీ దీర్ఘకాలంగా ఇది అధిక స్థాయిలో ఉంటే అధిక రక్తపోటు, శరీరంలో వాపు, పొట్ట చుట్టూ కొవ్వు పెరగడం, మెటబాలిక్ సమస్యలు వంటి ప్రమాదాలు పెరుగుతాయి. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం కూడా అధికమవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హార్మోన్ల సమస్యలు ఒక్కటే కాకుండా పరస్పరం కలిసిపోవడం వల్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. ఉదాహరణకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ రక్తనాళాలను దెబ్బతీసి కొవ్వు పేరుకుపోవడాన్ని వేగవంతం చేస్తుంది. మహిళల్లో మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గిపోవడం వల్ల గుండెకు సహజ రక్షణ తగ్గుతుంది. పురుషుల్లో టెస్టోస్టెరాన్ అసమతుల్యత కూడా మెటాబాలిక్ మార్పుల ద్వారా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

**ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు..**

హార్మోన్ సంబంధిత గుండె సమస్యలను గుర్తించడం కష్టమవడానికి ప్రధాన కారణం ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడమే. అలసట, నిద్రలేమి, మూడ్ మార్పులు, బరువు పెరగడం వంటి లక్షణాలను చాలామంది జీవనశైలి సమస్యలుగా తీసుకుంటారు. కానీ లోపల హార్మోన్ల అసమతుల్యత గుండెపై ప్రభావం చూపుతూనే ఉంటుంది. అందుకే ఇప్పుడు వైద్యులు సాధారణ కొలెస్ట్రాల్, బీపీ పరీక్షలతోపాటు హార్మోన్ పరీక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కారణం తెలియని అధిక రక్తపోటు, గుండె స్పందనలో అసమతుల్యత లేదా మెటాబాలిక్ సమస్యలు ఉన్నవారిలో హార్మోన్ స్థాయిలను పరీక్షించడం అవసరమని చెబుతున్నారు. హార్మోన్ అసమతుల్యతలను ప్రారంభ దశలో గుర్తిస్తే చాలావరకు నియంత్రించవచ్చు. సరైన మందులు, జీవనశైలి మార్పులు, ఒత్తిడి నియంత్రణ, క్రమం తప్పని వైద్య పరీక్షల ద్వారా గుండెకు కలిగే దీర్ఘకాలిక ప్రమాదాలను తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యం అంటే కేవలం రక్తనాళాలు, కొలెస్ట్రాల్ మాత్రమే కాదని, శరీరంలోని హార్మోన్ల సమతుల్యతతో కూడా అది ముడిపడి ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, మెటబాలిక్ సమస్యలు పెరుగుతున్న సమయంలో ఈ విషయంపై అవగాహన పెంచుకోవడం అత్యంత అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# డీజిల్ దొంగలు అరెస్ట్

**మహేశ్వరం, మే 13 వార్త వేదిక సూర్య::** మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని దిల్వార్‌గూడ -- జండాగూడ ప్రాంతాల్లో పార్క్ చేసిన ఆర్టీసీ బస్సు, డీసీఎం, టిప్పర్ వాహనాల నుంచి సుమారు 440 లీటర్ల డీజిల్ దొంగిలించిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారు సాబావత్ రమేష్ (30), ముడావత్ గణేష్ (18)గా పోలీసులు గుర్తించారు. వీరు రాత్రి సమయంలో బ్లూ కలర్ స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చి వాహనాల నుంచి డీజిల్ చోరీ చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. సీసీ కెమెరా ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను పట్టుకున్న పోలీసులు వారి వద్ద నుంచి 330 లీటర్ల డీజిల్, ఒక కార్, రూ. 19,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. మహేశ్వరం ఇన్స్పెక్టర్ ఎస్.



రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై వి. ప్రసాద్, క్రైమ్ టీమ్ దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట ,మే 13 (వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట మండల లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల యాదయ్య గారి కుమార్తె వివాహము పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం సర్పంచులు పులిపలుపుల సునీత వీరస్వామి గర్దాస్ విక్రమ్ మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ మాజీ యూత్ మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉప సర్పంచులు నీల నరసింహ చొప్పరి నరసింహ మాజీ ఉపసర్పంచులు బత్తిని మహేష్ గండికోట ఆంజనేయులు నాయకులు బొలుగుల కృష్ణ బొడ్డుపల్లి రాజు అనంత చారి జోగుల సత్యనారాయణ స్వామి సైదులు వెంకట్ రెడ్డి అశోక్ మల్లేశం శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# బత్తిని హన్మంత్ మృతి బిఆర్ఎస్ కు తీరని లోటు



**మోత్కూరు, మే 13 (వార్త వేదిక సూర్య):** బి.ఆర్.ఎస్.మండల సీనియర్ నాయకులు,పనకబండ మాజీ సర్పంచ్ బత్తిని హన్మంత్ గౌడ్ ఆకాల మృతి బిఆర్ఎస్.కు తీరని లోటని బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి రామకృష్ణారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బారాస మోత్కూరు అడ్డగూడూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు కొణతం యాకూబ్ రెడ్డి,తీపిరెడ్డి మేఘారెడ్డి, బారాస గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పొన్నెబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవికాల్వలో మద్యం అమ్మకాలకు నిషేధం.. 20 నుంచి అమలుకు శ్రీకారం



**మోత్కూరు(అడ్డగూడూరు,), మే 13 (వార్త వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామ ప్రజలు, మహిళలు, యువత ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం గ్రామ సర్పంచ్ వల్లంపట్ల రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొని గ్రామంలో మద్యం విక్రయాలు, వినియోగించడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో 2026 మే 20వ తేదీ నుంచి మద్యం విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని వార్డు సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం సహకరించాలని గ్రామసభ ముక్తకంఠంగా కోరారు. గ్రామంలో ఎవరైనా రహస్యంగా మద్యం విక్రయాలు నిర్వహించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సభలో గ్రామస్తులందరూ నిర్ణయించారు. గ్రామాభివృద్ధి, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి జూన్ 2 లోపు జ్యుడిషియల్ కమిషన్ వేయాలి

**- టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్**



**వలిగొండ: మే 13 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం అనేక పోరాటాలు బలిదానాలు త్యాగాల ఫలితంగా సాధ్యమైందని ఉద్యమకారుల త్యాగాలు లేకుండా నేడు కొందరు అనుభవిస్తున్న భోగాలు పదవులు సాధ్యమయ్యేవి కావని మలిదశ ఉద్యమకారుడు టియుజెఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్యాగాలు చేయని వారికి పదవులు ఎలా దక్కాయో ఆలోచించాలని ఆయన అన్నారు ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రంలో నేడు అనేకమంది ఉద్యమకారులు కనీస జీవన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొనడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రం కోసం పోరాడిన వారికి తగిన గుర్తింపు గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి జూన్ 2 లోపు ఉద్యమకారులను గుర్తించేందుకు జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఉద్యమకారుల త్యాగాలను గౌరవిస్తూ వారికి తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

# శంకరమ్మకు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, మే 13 (వార్త వేదిక సూర్య):** ఇటీవల రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన మండలంలోని పొడిచేడు గ్రామానికి చెందిన కాసోజు శంకరమ్మను పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు బుధవారం పొడిచేడులో ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన శ్రీకాంతాచారి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి మహిళ కమీషన్ సభ్యురాలుగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు.

# మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఆత్మకూరు (ఎం), మే 13,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ యాన యాస్మిన్ సూచించారు బుధవారం ఆమె మండలంలోని సర్వేపల్లి గ్రామంలో మహిళ సంఘ భవనము సందర్శించారు. అనంతరం సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్,ఎంపీడీవో రాములు నాయక్, ఏ పీ ఓ రమేష్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఇంజనరేష్,వి బి కే లావణ్య ఎపిఎం,సిసి కొమురయ్య వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**మోత్కూరు, మే 13 (వార్త వేదిక సూర్య):** మండలంలోని ముషిపట్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బుధవారం స్థానిక వార్డు సభ్యులు బుషిపాక శ్రీకాంత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంగా ప్రజలు కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



# నీట్ పేపర్ లీకేజీ బాధ్యులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను భర్తరఫ్ చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ డిమాండ్**

**మోత్కూరు, మే 13 (వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా కోట్లాది విద్యార్థుల భవిష్యత్ ను నిర్ణయించే నీట్ బిబి2026 పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దారుణమైనదని,దీనికి బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష ను లీక్ చేసిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ మాట్లాడుతూ రాజస్తాన్ లోని సికర్ ప్రాంతం నుంచి ఈ లీక్ నెట్ వర్క్ నుంచి సమాచారం వచ్చిందన్నారు. వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ప్రచారం అయ్యాయని, తర్వాత ప్రశ్న పత్రంలో వాటిలో 100 పైగా ప్రశ్నలు మ్యాచ్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయని తెలిపారు. పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ప్రక్షాళన చేయాలని శాంతి కుమార్ డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటికే నిరుద్యోగం, కార్పొరేట్ విద్యావ్యవస్థ, కోచింగ్ మాఫియా భారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులపై ఇది మరో మోసపూరిత దాడి అని అన్నారు. పరీక్షలకు ముందు ప్రశ్నాపత్రం బయటికి రావడం అనేక ప్రశ్నలు అసలు పరీక్షతో సరిపోవడం,తదనంతరం పరీక్ష రద్దు వరకు వెళ్లడం దేశ పరీక్ష వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైందని స్పష్టం చేస్తుందన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు వ్రాస్తుంటే డబ్బు,అవినీతి, కోచింగ్ మాఫియా రాజకీయ సంబంధాల ఆధారంగా కొందరికి ప్రశ్న పత్రాలు చేరడం అత్యంత ప్రమాదకరంగా ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఇది పేపర్ లీక్ కాదని, విద్యార్థుల భవిష్యత్ అమ్ముకునే విద్య మాఫియా కుట్ర అని




ఆరోపించారు. ఈ నెల 3న జరిగిన నీట్ బిబి2026 పేపర్ లీకేజీ వల్ల దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులతో చెలగాటమాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నీట్ పరీక్ష పై సుప్రీం కోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలని, లీకేజీకి పాల్పడిన మాఫియా అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని శాంతి కుమార్ డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట గౌతమ్, విజయ్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 347
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
గురువారం,
మే 14, 2026

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్



**సికింద్రాబాద్, మే 13(వార్త వేదిక సూర్య) :** మోండా మార్కెట్ డివిజన్ కుమ్మరిగూడ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సరైన నీటి క్యూరింగ్ మరియు పనుల నాణ్యత పై నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కుమార్ మోలగారం తో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల భేటీ



**సికింద్రాబాద్, మే 13(వార్త వేదిక సూర్య) :**ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు విద్యానగర్ సీతాఫలమండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న తీవ్రమైన తరగతి గదుల కొరత సమస్య గురించి మంగళవారం రోజున రవాణా శాఖ మంత్రి మరియు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కళాశాలలో ఉన్న సమస్యలను మాజీ కార్పొరేటర్ డా.సామల హేమ గారు తీసుకెళ్లగా, తాత్కాలిక పరిష్కారంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఖాళీ భవనాన్ని డిగ్రీ కళాశాల అవసరాల కోసం కేటాయించాలని మంత్రి ను కోరారు.ఈ విషయం పై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌తో మాట్లాడి, బుధవారం రోజున ప్రత్యక్షంగా కలిసి సమస్యను వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ రోజు మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలగారం గారిని కలిసి కళాశాలలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను వైస్ చాన్సలర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థుల విద్యాభ్యాసానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని, తక్షణ చర్యలు తీసుకుని తాత్కాలికంగా విశ్వవిద్యాలయ పరిధిలో ఉన్న ఖాళీ భవనాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించాలని వీసీ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భారతి,వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ మూర్తి మరియు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు




# గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం

**- మహేశ్వరం సీఐ హెచ్చరిక**

**మహేశ్వరం, మే 13: వార్త వేదిక సూర్య :**మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణ, అక్రమ గంజాయి రవాణా, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ తెలిపారు.సదస్సులో సీఐ మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అక్రమంగా గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.

ఇటీవల ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన కొందరు వ్యక్తులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా సంచరిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నేపాల్ గ్యాంగ్ తరహా సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆధార్, గుర్తింపు పత్రాలు లేని అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని చెప్పారు. సరైన ఆధారాలు చూపించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎస్సైలు రాఘవేందర్, ధనుంజయ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.







# ఎండల్లో దాహార్తిని తీర్చిన వాసవి వెల్ఫేర్ అసోసియేషన్

**- మణికొండ బస్ స్టాప్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ**

**మైలర్ దేవ్ పల్లి, మే 13 ( వార్త వేదిక సూర్య ) :**మండుతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు చల్లని ఉపశమనం కలిగించేందుకు వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మణికొండ బస్ స్టాప్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో బస్ స్టాప్ వద్దకు వచ్చే ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులు మరియు ప్రజలకు చల్లని మజ్జిగ అందించి వారి దాహార్తిని తీర్చారు. ఈ సేవా కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వొలం యాదగిరి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. సమాజ సేవే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రజలకు ఉపశమనం కలిగించే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు అభినందించారు.








# రాయరావుపేటలో ఉచిత కుట్టు, బ్యూటీ పార్లర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**బీబీనగర్, మే 13(వార్త వేదిక సూర్య) :** మహిళలు ఉచిత కుట్టు, బ్యూటీ పార్లర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలు పొందాలని కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి పిలుపునిచ్చారు. బీబీనగర్ మండల పరిధిలోని రాయరావుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు, బ్యూటీ పార్లర్ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో దోహదపడతాయని అన్నారు. శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు, బ్యూటీ పార్లర్ కిట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మహిళలు శిక్షణను పూర్తిగా ఉపయోగించుకుని ఆయా రంగాల్లో స్థిరపడాలని సూచించారు.గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ సొంత ఖర్చులతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు శిక్షణ పూర్తైన తర్వాత మహిళలకు కుట్టు మిషన్లు, బ్యూటీ పార్లర్ కిట్లు అందించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు తమవంతు సహకారంగా 15 కుట్టు మిషన్లు అందించేందుకు ముందుకు రావడం పట్ల సర్పంచ్ బొర్ర రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ బొర్ర సంతోష,మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు,మాజీ సర్పంచ్ కొమ్మిడి సుభాష్ రెడ్డి,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ యర్కల శివ నాగరాజు గౌడ్,వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**